# ఒరే ఒరే! సరే సరే!

చిల్లర రాళ్లకు
మ్రొక్కుచునుంటే
చిత్తము చెడిపోను
ఒరే ఒరే!

చిత్తమునందున
చిన్మయరూపుని
చూచుచునుండుట
సరే సరే!

ఒక్కపొద్దులని
యెండుచునుంటే
ఒకరుగ చెడుదువు
ఒరే ఒరే!

ఏకమైనయా
వైభవమూర్తిని
చూచుచునుండుట
సరేసరే!

నీళ్లలో మునిగి
గొణుగుచుయుంటే
నిలకడ చెడునుర
ఒరే ఒరే!

నీళ్లలో వుండే
నిర్మల జ్యోతిని
చూచుచునుండుట
సరేసరే!

బాధగురువుల
పంచనుచేరితె
భావము చెడునుర
ఒరే ఒరే!

భావమందునా
బ్రహ్మశాంతిని
చూచుచునుండుట
సరే సరే!

భూములు అడవులు
తిరుగుచునుంటే
బుద్ధులు చెడునుర
ఒరే ఒరే!

బుద్ధులొౕవుండే
పున్నమచంద్రుని
చూౕచుచునుండుట
సరేసరే!